మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం వంతడపలలో పంచాయతీ కార్యదర్శిని నిలదీస్తున్న గ్రామస్తులు

దరఖాస్తులు 300.. అర్హులు 40 మందే!

- తప్పుల తడకగా రేషన్‌కార్డు లబ్ధిదారుల జాబితా
- కార్యదర్శిని నిలదీసిన కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు

నర్సింహులపేట, జనవరి 19 : కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన రేషన్‌కార్డుల జాబితా ప్రజలను గందరగోళంలో పడేసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డునే ప్రామాణికం చేయడంతో కులగణనలో ప్రతిఒక్కరూ కొత్త రేషన్ కార్డు, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు కోసం పేర్లను నమోదు చేయించుకున్నారు. సర్వేలో రాయించుకున్న వారి పేర్లు జాబితాలో రాకపోగా, అనర్హులకు పేర్లు ఉండడంతో గందరగోళ పరిస్థితి నెలకొన్నది. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం వంతడపల గ్రామంలో ఆదివారం గ్రామ కార్యదర్శి రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసాలో వచ్చిన పేర్లను చదివి వినిపించారు. అనర్హుల పేర్లు జాబితాలో ఉండడంతో గ్రామస్తులు ఆందోళనకు దిగారు. కులగణన సమయంలో హైదరాబాద్, ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వాళ్లు కూడా గ్రామానికి వచ్చి తమకు రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు కావాలని సర్వేలో నమోదు చేయించుకున్నారు. గ్రామం నుంచి 300 నుంచి 400 మంది రేషన్ కార్డుల కోసం సర్వేలో నమోదు చేసుకోగా, కేవలం 40 మంది పేర్లు మాత్రమే రావడమేంటని కార్యదర్శిని ప్రశ్నించారు. జాబితాలో అర్హుల పేర్లు లేకుండా, తాత్కాలికంగా నివాసముంటున్న వివిధ రాష్ట్రాలకు చెందిన వారి పేర్లు, అనర్హుల పేర్లు రావడంతో గొడవలు మొదలయ్యాయి. లిస్టులో పేర్లు లేని వారంతా గ్రామపంచాయతీ వద్దకు వెళ్లి తమ పేర్లు ఎలా తొలగించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తమ పేర్లు అర్హుల జాబితాలో చేర్చకపోతే ఆందోళనకు దిగాల్సి వస్తుందంటూ హెచ్చరిస్తున్నారు.

లిస్టులో నా పేరు లేదు

కులగణన సమయంలో అధికారులు మా ఇంటికి వచ్చారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న. మా ఇంటికి రెండు ప్రజాపాలన స్టిక్కర్లు పెట్టారు. తీరా ఇప్పుడు చూస్తే నాపేరు లిస్టులో లేదు. అధికారుల తప్పిదం వల్ల నాకు రేషన్ కార్డు లేకుండాపోయింది. మరోసారి రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోమంటున్నారు. ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలి. తప్పులు చేసిన అధికారులపై చర్య తీసుకోవాలి.

- కమటం వెంకన్న, వంతడపల, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు

ఉద్యోగస్థుల పేర్లున్నాయి

మా గ్రామంలో రేషన్‌కార్డు కోసం 300 మంది అర్హులు దరఖాస్తు చేసుకున్నారు. కానీ, ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో మాత్రం 40 పేర్లు మాత్రమే ఉన్నాయి. ఇందులో కార్డు ఉన్నవారు, ఉద్యోగం ఉన్నవారి పేర్లు ఉన్నాయి. వ్యవసాయం ఉన్న వారి పేర్లు ఆత్మీయ భరోసాలో చేర్చారు. అర్హులైన వారికి రేషన్‌కార్డులు, ఆత్మీయ భరోసా అందించే విధంగా చూడాలి.

- వెలిశాల యాకయ్య, వంతడపల

‘స్థానిక’ ఎన్నికలపై గందరగోళం

- బీసీల రిజర్వేషన్లపై సందిగ్ధం
- ఇప్పటికీ కొలిక్కిరాని కులగణన
- అందని డెడికేటెడ్ కమిషన్ నివేదిక
- 50 శాతం కోటా దాటాలంటే పార్లమెంట్‌లో చట్టం చేయాల్సిందే
- అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని నిర్ణయించిన రాష్ట్ర సర్కారు
- వెరసి ఎన్నికలు మరికొంత కాలం ఆలస్యమయ్యే అవకాశం

హైదరాబాద్, జనవరి 19 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణపై గందరగోళం నెలకొన్నది. జనవరి చివరి వారంలో నోటిఫికేషన్ ఇచ్చి ఫిబ్రవరి 15లోగా సర్పంచ్ ఎన్నికల ప్రక్రియను పూర్తిచేస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఆచరణలో మాత్రం అడుగు ముందుకుపడటం లేదు. జనవరి నెల మూడో వారం పూర్తికావస్తున్నా దానిపై స్పష్టత రావడం లేదు. రాష్ట్రంలో వివిధ కులాల జనాభా, వారి ఆర్థిక, సామాజిక పరిస్థితులు తెలుసుకునేందుకు చేపట్టిన కులగణన సర్వేకు మంత్రివర్గ ఆమోదం లభించలేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కేటాయింపు లక్ష్యంగా నియమించిన డెడికెటెడ్ కమిషన్ నివేదిక అందలేదు. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలు ఇప్పట్లో నిర్వహించే పరిస్థితులు కనిపించడం లేదు.

ఏడాదైనా సందిగ్ధమే..

సర్పంచుల పదవీకాలం ముగిసి దాదాపు ఏడాది కావస్తున్నది. అయినప్పటికీ ఎన్నికల నిర్వహణపై ఏర్పడిన సందిగ్ధం తొలగడం లేదు. క్షేత్రస్థాయి నాయకత్వం నుంచి ఒత్తిడి పెరుగుతున్నా ప్రభుత్వం మాత్రం ఈ దిశగా చర్యలు చేపట్టడం లేదు. ముఖ్యమంత్రి, మంత్రులు త్వరలోనే ఎన్నికలంటూ తరచూ ఊదరగొడుతున్నప్పటికీ వాస్తవ పరిస్థితులు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి. 42 శాతం బీసీ కోటా కేటాయింపు, కులగణన సర్వేకు చట్టబద్ధతపై నీలినీడలు కమ్ముకున్నాయి. మరోవైపు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత కనిపిస్తున్నదని అధికార పార్టీకి చెందిన ముఖ్య నాయకులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఎన్నికలకు వెళ్తే ఎదురుదెబ్బ తగలడం ఖాయమని లోలోన దిగులు పడుతున్నారు. దీంతో ఈ నెల 26 నుంచి రైతుభరోసా, రైతు కూలీలకు నగదు చెల్లింపు, ఇందిరమ్మ ఇండ్ల పథకం, రేషన్‌కార్డుల పంపిణీని పూర్తి చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర కాంగ్రెస్ అధినాయకత్వం భావిస్తున్నది. ఈ నేపథ్యంలోనే క్యాడర్ నీరుగారిపోకుండా ఉండేందుకే త్వరలోనే స్థానిక ఎన్నికలంటూ ఊదరగొడుతున్నట్టు తెలుస్తున్నది.

చట్టపరమైన చిక్కుముడులెన్నో..

రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నా ఎన్నికలకు చట్టపరమైన చిక్కుముడులు ఎదురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా కేంద్రం అనుమతి లేకుండానే చేపట్టిన కులగణన నివేదికను బహిర్గతం చేయడం ద్వారా న్యాయపరమైన సమస్యలు ఎదురుకానున్నాయి. గతంలో బీహార్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో చేపట్టిన కులగణన కోర్టుల్లో నిలబడలేదు. ఈ పరిస్థితుల్లో మన రాష్ట్రంలో చేపట్టిన కులగణన నివేదికను బహిర్గతం చేస్తే దానిపై ఎవరైనా కోర్టుకు వెళ్తే సర్కారుకు చుక్కెదురయ్యే అవకాశాలు ఉంటాయని న్యాయనిపుణులు చెబుతున్నారు. గతంలో వివిధ రాష్ట్రాల్లో ఎదురైన పరిస్థితులు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను వారు ఉదహరిస్తున్నారు.

42 శాతం కోటా తేల్చడం కష్టమే..

బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని కాంగ్రెస్ ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. ఇందుకోసం బీసీ కమిషన్ ఏర్పాటుతో పాటు కులగణన చేపడుతున్నామని చెప్పింది. అయితే బీసీ కమిషన్‌కు రిజర్వేషన్లు ప్రతిపాదించే అధికారం లేదని బీసీ సంఘాలు, న్యాయకోవిదుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రభుత్వం నవంబర్ 4న డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి వివరాలు సేకరించింది. కానీ, ఇప్పటివరకు ప్రభుత్వానికి నివేదిక అందించలేదు. అయితే ఈ కమిషన్ 42 శాతం ఇవ్వాలని ప్రతిపాదించినా ఆచరణ సాధ్యంకాదని న్యాయనిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే స్థానిక ఎన్నికల్లో 50 శాతం కోటా దాటితే కోర్టుల్లో చెల్లుబాటు కాదని పేర్కొంటున్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ట్రిపుల్ టెస్ట్ పాసయ్యే అవకాశం ఎంత మాత్రం లేదంటున్నారు.

ఆలస్యం అనివార్యం..

ఇప్పటికే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత నెలకొనడం, మరోవైపు చట్టపరమైన చిక్కులు కొలిక్కివచ్చే అవకాశాలు లేకపోడంతో ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రెండు వారాల్లో సర్పంచ్ ఎన్నికల ప్రక్రియను పూర్తిచేస్తామని ఎలక్షన్ కమిషన్ అధికారులు చెబుతున్నా ప్రభుత్వం మాత్రం ఇందుకు సంసిద్ధత తెలపడం లేదు. ఎందుకంటే పథకాల ఫలాలు అందకపోవడం, చట్టపరమైన ఇబ్బందుల నేపథ్యంలో కక్కలేని, మింగలేని పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కొంటున్నది. ఈ వ్యవహారాలన్నీ కొలిక్కి వచ్చిన మీదటే స్థానిక ఎన్నికలు నిర్వహించనున్నట్టు తెలుస్తున్నది. ఇందుకు సుమారు మూడు, నాలుగు నెలలు పట్టే అవకాశం లేకపోలేదు.

రాజ్యాంగ సవరణ తప్పనిసరి..

ఒకవేళ స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం కోటాకు మించి రిజర్వేషన్లు ఇవ్వాలంటే రాజ్యాంగ సవరణ తప్పనిసరని న్యాయకోవిదులు చెబుతున్నారు. మరి కేంద్రం అందుకు అనుమతిస్తుందా? అనే విషయంలో అనేక అనుమానాలు ఉన్నాయి. ఎందుకంటే ఒక రాష్ట్రానికి అనుమతి ఇస్తే దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఇదే డిమాండ్ వచ్చే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో చట్ట సవరణకు అంగీకరించే పరిస్థితులు ఎంత మాత్రం కనిపించడం లేదు. ఒకవేళ బీసీ రిజర్వేషన్లు లేకుండానే ఎన్నికలకు వెళ్తే ఆయా వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు బీసీ వర్గానికి చెందిన మంత్రులు సైతం ఇందుకు ఒప్పుకొనే అవకాశాలు కపిపించడం లేదు.

దైవ దర్శనానికి వెళ్తున్న వాహనం బోల్తా

- డీసీఎంలో 80 మంది ప్రయాణం ఒకరి మృతి.. 40 మందికి గాయాలు
- రిమ్స్, ఉట్నూర్ దవాఖానల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

మాల్కుగూడ మూలమలుపు వద్ద బోల్తా పడ్డ డీసీఎం వాహనం

నార్నూర్/ఇంద్రవెల్లి/ఎదులాపురం, జనవరి 19 : ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం సూర్యగూడకు చెందిన ఆదివాసులు 80 మంది వరకు మహారాష్ట్రలోని జంగుబాయి దర్శనానికి ఆదివారం డీసీఎం వాహనంలో బయలుదేరారు. నార్నూర్ మండలంలోని మాల్కుగూడ మూలమలుపు వద్ద వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను తొమ్మిది అంబులెన్స్‌లు, ప్రైవేటు వాహనాల్లో నార్నూర్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. 15 మంది పరిస్థితి విషమంగా ఉండడంతో ఉట్నూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అందులోనుంచి కొందరి పరిస్థితి మరింత విషయమంగా ఉండడంతో రిమ్స్‌కు తీసుకెళ్లారు. రిమ్స్‌లో కుమ్ర మల్కు, కుమ్మర రాంబాయి, మేస్రం నాని, కుమ్రం భీంరావు, జంగుబాయిలు చికిత్స పొందుతున్నారు. ఇందులో కుమ్ర మల్కు(61) తలకు తీవ్ర గాయం కావడంతో చికిత్స పొందుతూ మృతి చెందింది.

చద్మల్‌తండాలో నకిలీ నోట్ల కలకలం



గాంధారి, జనవరి 19: కామారెడ్డి జిల్లా గాంధారి మండలం చద్మల్‌తండాలో నకిలీ 500 నోట్లు కలకలం రేపిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చద్మల్‌తండాలో ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా లక్ష్మమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఆలయ అభివృద్ధికి భక్తులు పెద్ద మొత్తంలో కానుకలు, విరాళాలు సమర్పిస్తారు. ఆ డబ్బులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తండాలో అవసరం ఉన్న వారికి వడ్డీకి ఇస్తారు. కమిటీలోని ఓ బాధ్యుడు ఉత్సవాల అనంతరం వడ్డీకి ఇచ్చి, తిరిగి జాతర సందర్భంగా వాటిని తీసుకుంటాడు. రూ.కోటి వరకు ఆలయ డబ్బులు ఉన్నట్లు సమాచారం. ఈ ఏడాది కూడా జాతర అనంతరం డబ్బులను తండాలో అవసరం ఉన్న పలువురికి వడ్డీకి ఇచ్చారు. కాగా ఇందులో ప్రతి ఐదు వందల నోట్ల కట్టలో నాలుగు నకిలీ నోట్లు ఉన్నట్లు కొందరు గుర్తించారు. ఈ విషయమై బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు సమాచారం. తండాలోని పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు తెలిసింది.

బాలికల జూనియర్ కళాశాల నిర్మిస్తాం

పెద్దపల్లి టౌన్, జనవరి19 : బాలికల సౌకర్యార్థం ప్రభుత్వం జూనియర్ కళాశాల మైదానంలో గర్ల్స్ జూనియర్ కళాశాల భవన నిర్మాణం చేపటనున్నట్లు ఎమ్మెల్యే విజయరమణారావు తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం ఉదయం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులతో కలిసి వాకింగ్ చేశారు. బ్యాడ్మింటన్, క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఇక్కడ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మందల సత్యనారాయణరెడ్డి, కొట్టె సదానందం, ఉప్పు రాజు, బొడ్డుపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్లు తూముల సుభాష్ రావు, భూతగడ్డ సంపత్, నాయకులు పాల్గొన్నారు.

అంబులెన్స్ ప్రారంభం

మంథని, జనవరి 19: శ్రీ సీతారామ సేవా సదన్‌కు బోయింగ్ ఇండియా కంపెనీ అందజేసిన అంబులెన్స్‌ను సేవా సదన్ వ్యవస్థాపకుడు గట్టు నారాయణ గురూజీ ఆదివారం ప్రారంభించారు. ప్రజలకు సేవలందించేందుకు శ్రీ సీతారామ సేవా సదన్‌కు ఉచితంగా అంబులెన్స్‌ను అందజేసిన చేసిన బోయింగ్ ఇండియా సీఎస్‌ఆర్ హెడ్ యజ్ఞంభట్ల ప్రవీణ రాజేశ్వర్, డాక్టర్స్ ఫర్ యూ అధ్యక్షుడు రజత్‌జైన్, బోయింగ్ ఇండియా కంపెనీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సేవా సదన్ అధ్యక్షుడు కేవీఎల్ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షుడు కే. శ్రీనివాస్, కార్యదర్శి గణపతి, సంయుక్త కార్యదర్శి ప్రహ్లాద్, కోశాధికారి అంబరీశ్, సభ్యులు సువర్ణ చంద్రశేఖర్, హరి, అవధానిగారి జ్యోతి, రాధా కృష్ణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 19: పట్టణంలోని పరశురాంనగర్‌కు చెందిన దాసరి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబానికి పీఎన్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ రూ.10వేలు సాయం అందజేసింది. బాధిత కుటుంబం ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న ట్రస్ట్ ప్రతినిధులు ఆదివారం వారిని పరామర్శించి, సాయం అందజేశారు. ఇక్కడ ట్రస్ట్ అధ్యక్షుడు పెండ్రు డిలైట్, ఉపాధ్యక్షురాలు పెండ్రు ఉజ్వల, ప్రధానకార్యదర్శి మారం రాజ్‌కుమార్, కోశాధికారి పెండ్రు జీవన్, స్వచ్ఛంద కార్యకర్తలు సుజాత, రాజమణి, ప్రసన్న, సుమంత్, రమేశ్, శ్యామ్, మోజెస్, రాహుల్ ఉన్నారు.

కరాటే క్రీడాకారులకు బెల్టులు ప్రదానం

మంథని, జనవరి 19: స్థానిక ఫ్రెండ్స్ క్లబ్‌లో సికోకాయి సిటోరియా కరాటే క్రీడాకారులకు శిక్షకుడు కావేటి సమ్మయ్య ఆదివారం బెల్టు టెస్ట్ నిర్వహించారు. వివిధ విభాగాల్లో పరీక్షలు నిర్వహించి, ప్రతిభ ఆధారంగా బెల్టులకు ఎంపిక చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేశ్ రెడ్డి క్రీడాకారులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బానయ్య, కౌన్సిలర్ వీకే రవి, కరాటే అకాడమీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి సమ్మయ్య, చీఫ్ ఎగ్జామినర్ పాలకుర్తి పాపయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 19: గోదావరిఖనిలోని వంకబెండు రోడ్డు మీద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. పట్టణానికి చెందిన తండ్రీకూతుళ్లు రాజమౌళి, తేజస్వీని స్కూటీ మీదుగా వస్తుండగా, ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో గాయపడ్డారు. రాజమౌళికి తీవ్ర గాయాల య్యాయి. వారు గోదావరిఖని దవాఖానలో చికిత్స పొందుతున్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన

మంథని రూరల్, జనవరి 19: గద్దపల్లి పీహెచ్‌సీ ఆరోగ్య సిబ్బంది రచ్చపల్లి గ్రామంలో ఆదివారం క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి పోశం ఎంఎల్‌హెచ్‌పీ అనూష, ఏఎన్ఎం జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ స్వామి, ఆశా కార్యకర్త సునీత, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముత్తారం : వేదికపై పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు

ముత్తారం, జనవరి 19: అడవిశ్రీరాంపూర్‌లో హైస్కూల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 1997-1998 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు 26 ఏళ్ల తరువాత ఒకే చోట కలుసుకున్నారు. వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఎంఈవో ఓదెలు, అమ్మ ఆదరక్క పాఠశాల చైర్మన్ సీహెచ్ స్రవంతి, పూర్వ ఉపాధ్యాయులు హన్మంత్, వెంకటేశ్వర్లు, స్వామి, శ్రీనివాస్, ఆశాలు, పూర్వ విద్యార్థులు శ్రీనివాస్, దివాకర్, సంపత్ రావు, రమేశ్, మనోహర్, రాజయ్య, బాగ్య, రజిత, శారద పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్,జనవరి19: మంగపేట హైస్కూల్ 2005-06 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం హైస్కూల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అప్పటి విద్యార్థులంతా తమ పిల్లా పాపలతో ఒకే వేదిక వద్దకు చేరుకున్నారు. తమ చిన్ననాటి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆటాపాటలతో రోజంతా సంతోషంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. పూర్వ విద్యార్థి కంజుల కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు నారాయణ, స్వామిదాస్, సీతాబాయ్, సునీత, వసంత, స్వరూప, బుడిగె కుమార స్వామి, జాన్సన్ బాషా, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసి మాజీ ఎమ్మెల్యే చందర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో మాజీ ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని, జనవరి 19: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లో కలిసిన కోరుకంటి చందర్ కేటీఆర్‌ను కలిసి మొక్క అందజేసి ఆప్యాయతను పంచుకున్నారు.

పరామర్శ

మంథని/మంథని రూరల్, జనవరి 19: పట్టణంలోని పోచమ్మవాడకు చెందిన సురపత్తుల శంకర్ మృతి చెందాడు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. శంకర్ మృతదేహంపై పూలు చల్లి నివాళులర్పించారు. ఖానాపూర్‌లో నారమల్ల మల్లమ్మ, బిరుదు చిలకమ్మ, పర్శవేన శంకరయ్య ఇటీవల మృతి చెందగా ఆయా కుటుంబాలను పుట్ట మధూకర్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదే గ్రామానికి చెందిన నారమల్ల రాజయ్య, తోట రాజక్క అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించారు.

కమాన్ పూర్, జనవరి 19 : రొంపికుంటలో గీతకార్మికుడు వడ్లకొండ నారాయణ, కూచన కనుకయ్యను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదివారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల మిడివెల్లి శంకర్, కోల కవిత, జూలేఖ బేగం, భూత గడ్డల మల్లయ్య మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

21 నుంచి సభలు

కోల్‌సిటీ, జనవరి 19: కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి అర్హుల ఎంపికకు ఈనెల 21,22, 23 తేదీల్లో వార్డు సభలు నిర్వహించనున్నట్లు రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏసీ) అరుణ శ్రీ తెలిపారు. 21న ఉదయం 1,2,11,12,21, 22, 31,32,41,42 డివిజన్లలో, మధ్యాహ్నం 3,4,13,14,23,24,33,34,43,44 డివిజన్లలో, 22న ఉదయం 5,6,15,16,25,26, 35,36,45,46, మధ్యాహ్నం 7,8,17, 18, 27,28,37,38,47,48 డివిజన్‌లలో, 23న ఉదయం 9,19,29,39,49, మధ్యాహ్నం 10,20,30,40,50 డివిజన్లలో వార్డు సభలు ఉంటాయని వివరించారు. జాబితాలో పేర్లు లేని వారు కొత్త రేషన్ కార్డులకు ఈ వార్డు సభల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. తమ పేరు, కుటుంబ సభ్యుల పేర్లు, ఆధార్ నంబర్, ఇతర వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికుల రక్షణపై లేదు

గోదావరిఖని, జనవరి 19: సింగరేణి యాజమాన్యం ఉత్పత్తిపై చూపుతున్న కార్మికుల రక్షణపై చూపడం లేదని ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, బ్రాంచీ కార్యదర్శి ఆరెల్లి పోశం పేర్కొన్నారు. ఆదివారం స్థానిక భాస్కర్ రావు భవన్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఓసీపీ-5లో ట్రైనింగ్ లేని ఆపరేటర్లతో వాల్వో నడిపించి వాల్వో ప్రమాదానికి ఓసీపీ 5 అధికారులు కారణమని ఆరోపించారు. టెక్నీషియన్స్ లేకుండానే మజ్దూర్లతో పని చేయిస్తున్నారని, ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యంతోనే కార్మికుడు తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. కార్మిక వ్యతిరేక విధానాలను యాజమాన్యం అనుసరిస్తే సింగరేణి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ సమావేశాలను బహిష్కరిస్తామన్నారు. ఆర్జీ-1లో కార్మిక కుటుంబాలకు శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయడంలో యాజమాన్యం వైఫల్యం చెందినట్లు ఆరోపించారు. ఇక్కడ నాయకులు మాదన మహేశ్, రంగు శ్రీను, గుర్రం ప్రభుదాస్, గండిప్రసాద్, ఉదయభాను, మాదిరెడ్డి శ్రీధర్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూడి వెంకన్న, దొంత సాయన్న, కే శ్రీనివాసరావు, బలుసు రవి, చెప్యాల భాస్కర్, తదితరులు ఉన్నారు.

ముత్తారంలో కళాజాత

ముత్తారం, జనవరి 19: మండల కేంద్రంలో ఎస్ఐ నరేశ్ అధ్వర్యంలో పోలీస్ కళాబృందం కళాజాత నిర్వహించింది. సైబర్ క్రైమ్, మత్తుపదార్థాలు, ట్రాఫిక్ నిబంధనలు, ఆత్మహత్యల నివారణపై కళాబృందం సభ్యులు ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఇక్కడ పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

జూలపల్లి, జనవరి 19 :జూలపల్లికి చెందిన నిరుపేద మానుమండ్ల మధునయ్య ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ‘నేనున్నా’ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున ఆర్థికసాయం అందజేశారు. ఇక్కడ నాయకులు గంగిపెల్లి శ్రీనివాస్, బండి రాజయ్య, తాజొద్దీన్, నెరువట్ల లింగయ్య, సాదిక్, ఆసిఫ్ ఉన్నారు.

యువకుడి హఠాన్మరణం

ధర్మారం,జనవరి 19 :మండల కేంద్రానికి చెందిన సంపంగి జంపయ్య (32) శబరిమలైలో అయ్యప్ప దర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో హఠాన్మరణం చెందాడు. వివరాలిలా ఉన్నాయి. సంపంగి గంగవ్వ, చొక్కయ్య దంపతుల చిన్న కుమారుడు జంపయ్య బావుపేటలోని గ్రానైట్ క్వారీలో ట్రక్కు డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. జంపయ్య మండల కేంద్రానికి చెందిన మరో యువకుడితో కలిసి ఈ నెల13న శబరిమలైలో అయ్యప్ప దర్శనానికి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో బెంగళూరులో ఆగారు. ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో జంపయ్యకు కడుపు నొప్పి రావడంతో అక్కడి మెడికల్ షాప్‌కు వెళ్లి మందులు కొనుగోలు చేస్తుండగా అకస్మాత్తుగా కిందపడి హఠాన్మరణం చెందాడు. జంపయ్య మృతదేహం స్వగ్రామం తీసుకు వచ్చేందుకు కుటుంబ సభ్యులు ఆదివారం రాత్రి బెంగళూరుకు బయల్దేరి వెళ్లారు.

WATCH & ENJOY RELOADED VERSION IN THEATRES

మల్టిప్లెక్స్ టికెట్ ధర : 295/- 150/-, 350/- 200/-

సింగిల్ స్క్రీన్స్ టికెట్ ధర : 112/-, 90/-, 55/-,

సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.00,2.00,6.00,10.00

ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MYTHRI THEATRES విమల్ 70 - బాలానగర్ 8.00AM 64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond

MYTHRI THEATRES రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 10.45,2.45

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
మీరజ్ సినిమాస్ - చందానగర్
Cinépolis లూలూ మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్
Cinépolis టిఎన్‌ఆర్ ఎ/సి - కొంపల్లి
AMR ఎఎంఆర్ - మౌలాలి
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్
MOVIETIME యస్ఎల్‌టి - గచ్చిబౌలి
TIVOLI టివోలి - సికింద్రాబాద్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

పివిఆర్‌యస్2 - వరంగల్
MYTHRI శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
MYTHRI కెపియస్ (ఆదిత్య) - ఖమ్మం 11.00AM
సియస్ గెలాక్సీ ఎ/సి - ఖమ్మం
శ్రీసాయిరాం ఎ/సి - ఖమ్మం
MYTHRI వెంకటేశ్వర - కరీంనగర్ 11.00AM
నటరాజ్ ఎ/సి - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
వెంకటరమణ - సిరిపూర్‌కాగజ్‌నగర్
కమల 70 ఎ/సి - బైంసా
శాంతి 70 ఎ/సి - మరిపెడ
రంగ ఎ/సి - కోదాడ
దర్శన్ 70 ఎ/సి - కామారెడ్డి

హిందీ వెర్షన్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinépolis సుధ - శాలిబండ
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX సత్యనెక్లిస్ మాల్స్ ఎ/సి - కవాడిగూడ

MYTHRI MOVIE DISTRIBUTORS LLP